


## తెలంగాణ తేజం పాట ఆవిష్కరణ

కేసీఆర్ (కేశవచంద్ర రమావత్) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో చిత్ర బృందం ఆయనను కలిసింది. కేసీఆర్ (కేశవచంద్ర రమావత్) సినిమా హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఆయనతో పాటు సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్దార్ సుజాత, సింగర్ విహ, గీత రచయిత సంజయ్ మహేశ్ తదితరులు కేసీఆర్‌ను కలిశారు. కార్యక్రమంలో ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు. – హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ)

# 575 కోట్లకు 'సోం బీర్' ఎగనామం

- మధ్యప్రదేశ్‌ను లూటీ చేసిన కంపెనీ
- తెలంగాణలో ఎలా అనుమతిస్తారు? : క్రిశాంక్




హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ) : మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 'సోం డిస్టిల్లరీ అండ్ బ్రూవరీ' కంపెనీ 1998 నుంచి పలు దఫాలుగా రూ.575 కోట్ల మేర రుణాలు ఎగ్గొట్టిందని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెడుతున్న ఈ నకిలీ మద్యం కంపెనీ, రుణాల ఎగవేతతో మధ్యప్రదేశ్‌ను లూటీ చేసిందని శుక్రవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆరోపించారు. అలాంటి కంపెనీని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెనకేసుకురావడం విడ్డూరంగా ఉందని, తెలంగాణను కూడా లూటీ చేసేందుకు ఈ కంపెనీని ఇక్కడికి తీసుకొస్తున్నారా? అని ప్రశ్నించారు.


సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్
భారత ప్రభుత్వం, రక్షణ మంత్రిత్వ శాఖ
డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO)
యాద్గార్‌పల్లి (గ్రా), కీసర (మం), హైదరాబాద్–501301.
ముగింపు తేది: ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులు

Adv.No. CAS/ADMIN/MD/2024 తేది: 20 మే 2024

మెడికల్ డాక్టర్ ఉద్యోగం (కాంట్రాక్ట్ ప్రాతిపదికపై) కొరకు అర్హత గల డాక్టర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

1. ఉద్యోగం పేరు : మెడికల్ డాక్టర్ (కాంట్రాక్ట్ ప్రాతిపదికపై)
2. ఉద్యోగాల సంఖ్య : ఒకటి (01)
3. జీత భత్యం : నెలకు రూ.47,650/– (కన్సాలిడేటెడ్/ఫిక్స్‌డ్)
4. వయస్సు : 55 సంవత్సరాల కన్నా తక్కువ
5. విద్యార్హత : MBBS డిగ్రీ తప్పనిసరి
6. పని అనుభవం : ఎ) గవర్నమెంట్/డిఫెన్స్ ఎస్టాబ్లిష్‌మెంట్ లేదా పేరొందిన ప్రైవేట్ హాస్పిటల్ (లు)లో కనీసం 05 సంవత్సరాలు డాక్టర్‌గా పని చేసిన అనుభవం
బి) ముఖ్యంగా హైదరాబాద్ వారై ఉండి, ఇంగ్లీష్/హిందీ/తెలుగు భాషలు మాట్లాడటంలో ప్రావీణ్యత ఉండాలి.

నియమ నిబంధనలు

ఎ) ఈ ఉద్యోగం పూర్తిగా **కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉంటుంది.**
బి) NPA మరియు ఇతర అలవెన్సులు **అనుమతించబడవు.**
సి) నియామక కాలవ్యవధి నియామక తేదీ నుండి **ఒక** సంవత్సర కాలం పాటు లేదా రెగ్యులర్ అధికారిని CAS నియమించేంత వరకు ఉంటుంది, ఏది ముందైతే అది.
డి) ఈ ఉద్యోగానికి ఎంపిక చేయబడిన అధికారి తదుపరి ఏ దశలోనైనా రెగ్యులర్ గవర్నమెంట్ సర్వీస్ కొరకు ఎంపిక చేయబడితే సీనియారిటీ లేదా ఏదైనా ఇతర ప్రయోజనానికి అర్హులు కాజాలరు.
ఇ) నియామకం DRDO హెడ్ క్వార్టర్స్, న్యూ ఢిల్లీ ఆమోదానికి లోబడి ఉంటుంది.
ఎఫ్) పని వేళలు (సెలవు దినములు మినహా)–**సోమవారం నుండి శుక్రవారం – 9.00 గం. నుండి 17.30 గం. వరకు. శనివారం/ఆదివారం (ఎమర్జెన్సీ పై లేదా కాల్ పై)**

2. అర్హత గల అభ్యర్థులు ప్లెయిన్ పేపర్‌పై పేరు, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేది, సంప్రదింపులకు చిరునామా, విద్యార్హత, అనుభవ వివరాలు, ఫోన్ నంబర్, ఇ–మెయిల్ అడ్రస్ తెలియజేస్తూ టైప్ చేసిన దరఖాస్తులను, అన్ని సర్టిఫికెట్లు/యోగ్యతా పత్రాల ఫోటోకాపీలు మరియు రెండు తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌లతో పాటు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా **డైరెక్టర్, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (CAS), యాద్గార్‌పల్లి (గ్రా), కీసర (మం), హైదరాబాద్ – 501301, తెలంగాణ (రాష్ట్రం)**కు పంపి దాఖలు చేయాలి. ఎన్వలప్‌పై **"APPLICATION FOR THE POST OF MEDICAL DOCTOR (ON CONTRACT BASIS)"** అని వ్రాయాలి.
3. ఎటువంటి కారణాలు తెలుపకుండా ఏదైనా దరఖాస్తును అంగీకరించు/తిరస్కరించు హక్కు ఆర్గనైజేషన్‌కు కలదు.

సం/– (వి. కళ్యాణ్ చక్రవర్తి)
సైంటిస్ట్ "F"
DOMS
డైరెక్టర్, CAS తరఫున

CBC 10301/11/0046/2425


# అగ్రగామిగా టెస్కాబ్‌ను నిలిపా

- పలు సంస్కరణలు తీసుకొచ్చాం
- కంప్యూటరీకరణ, సైబర్ సెక్యూరిటీ, వినియోగదారుల సేవల్లో ఆదర్శం
- దురదృష్టవశాత్తు ఊహించని పరిణామం.. అందుకే రాజీనామా
- మీడియాతో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు


రాజీనామా పత్రాలు చూపుతున్న రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, మే 31(నమస్తే తెలంగాణ): చైర్మన్‌గా ఉన్న తొమ్మిదేండ్లలో తెలంగాణ సహకార బ్యాంకులను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దినట్టు టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు తెలిపారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చి బ్యాంకులను బలోపేతం చేయడంతోపాటు రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించామని వివరించారు. టెస్కాబ్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ఆయన ఆబిడ్స్‌లోని టెస్కాబ్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో తనపై అవిశ్వాసం పెట్టారని, కానీ అంతకన్నా ముందే తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో సహకార బ్యాంకులను ఎవరూ పట్టించుకోలేదని, తద్వారా రుణాలు అందక, ఇతర అవసరాలు తీరక సన్న, చిన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత రైతులకు న్యాయం జరిగేలా, సహకార బ్యాంకులను బలోపేతం చేసేందుకు నాటి సీఎం కేసీఆర్ దృష్టిపెట్టారని వివరించారు. టెస్కాబ్ చైర్మన్‌గా ఎన్నికైన తనకు ఆ బాధ్యతలను అప్పగించారని, కేసీఆర్ సహకారంతో సహకార బ్యాంకులను బలోపేతం చేసి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అప్పటికే 25 ఏండ్లుగా సహకార బ్యాంకుల్లో ఉద్యోగాల భర్తీని నిలిపివేయగా, తాము వచ్చిన తర్వాత 7,165 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. సహకార ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీని తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా నిలిపామని గుర్తుచేశారు. సహకార బ్యాంకుల మూల సిద్ధాంతం సింగిల్ విండో విధానాన్ని అమలుచేశామని పేర్కొన్నారు. నాబార్డ్ సహకారంతో రుణాలు తీసుకొని సహకార బ్యాంకుల ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటు, పంట ఉత్పత్తుల కొనుగోలు వంటి అన్ని వ్యాపారాలను నిర్వహించినట్టు తెలిపారు. సహకార బ్యాంకుల కంప్యూటరీకరణ, ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ విభాగాన్ని ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వివరించారు. ఈ రెండు అంశాల్లో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, అనేక రాష్ట్రాలు తమ విధానాన్ని అనుసరిస్తున్నాయని చెప్పారు.

### దురదృష్టవశాత్తు ఊహించని పరిణామం

సహకార బ్యాంకులను బలోపేతం చేసి, సాఫీగా సాగుతున్న క్రమంలో దురదృష్టవశాత్తు ఊహించని పరిణామం ఎదురైందని కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. బోర్డులోని డైరెక్టర్లు వారి అవసరం, స్వార్థం కోసమో, మరే ఇతర కారణాలతోనో పార్టీ మారి తనపై అవిశ్వాసం పెట్టారని అన్నారు. అందుకే తాను చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టంచేశారు. తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, పార్టీతో సంబంధం లేకుండా బ్యాంకుల, రైతుల అభివృద్ధికి కృషి చేశానని వివరించారు. సహకారం అనేది ఒక ఉద్యమమని, ఇది ఎల్లప్పుడూ కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు. తాను బతికి ఉన్నంత కాలం సహకార బ్యాంకుల బలోపేతం కోసం పని చేస్తానని స్పష్టంచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ వ్యవస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లే వారికి పగ్గాలు అప్పగించాలని కోరారు. సమావేశంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి కూడా తన రాజీనామాను ప్రకటించారు.

## 'సహకార' చరిత్రలో నిలిచిపోతారు

- వారి నిర్ణయం అభినందనీయం
- ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగలేదు
- రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇద్దరూ కేసీఆర్ బాటలో నడిచారు
- ఎక్స్ వేదికగా కొనియాడిన కేటీఆర్



హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమంటూ పదవులను సైతం గడ్డిపరకల్లా వదిలేయడం నేర్పిన కేసీఆర్ బాటలో నడుస్తూ తమ పదవులకు రాజీనామా చేసిన కొండూరి రవీందర్ రావు, గొంగిడి మహేందర్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎన్ని ప్రలోభాలు, ఒత్తిళ్లు వచ్చినా కాంగ్రెస్‌లో చేరకుండా నమ్మి నడిచిన బీఆర్ఎస్‌కు, కేసీఆర్ బాటకే జైకొట్టారని శుక్రవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సహకార బ్యాంకులను అద్భుతంగా నడిపిన వీరి పేరు రాష్ట్ర సహకార రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, రూ.పది వేల కోట్ల రుణాలతో ఉన్న టెస్కాబ్‌ను రూ.42వేల కోట్ల సంస్థగా తీర్చిదిద్ది, వినియోగదారుల సంఖ్యతో పాటు, డిపాజిట్లను మూడు రెట్లు పెంచి నమ్మకమైన సంస్థలుగా తయారు చేశారని గుర్తుచేశారు. వీరి రాజీనామా, నాయకత్వ లేమి రాష్ట్ర కో ఆపరేటివ్ రంగానికి తీరని లోటు అవుతుందని, అత్యుత్తమంగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధులను కుట్రపూరితంగా పక్కకు తప్పించి రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.

# కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్

- దేశంలో శత్రువులు.. తెలంగాణలో మిత్రులు
- ఒకపార్టీని గిల్లితే మరోదానికి నొప్పి
- రైతుల ఆర్తనాదాలు బీజేపీకి వినపడ్తలేవా?
- రైతు సమస్యలపై బీజేపీ దీక్ష చేయాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని, దేశంలో శత్రువులుగా ఉంటూనే తెలంగాణలో మిత్రబంధాన్ని కలిగిఉన్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ గురించి బీజేపీ దీక్షలు చేయడం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను పక్కదారి పట్టించేందుకేనని ఆరోపించారు. కాంగ్రెస్ హామీల అమలుకు బీజేపీ ఎందుకు దీక్షలు చేయడం లేదని శుక్రవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకొని రైతులు తల్లడిల్లుతుంటే వారి ఆర్తనాదాలు బీజేపీకి వినబడడం లేదా అని, ఆరు గ్యారంటీలు, 13 అంశాలపై కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై నిలదీసేందుకు బీజేపీ నేతలకు గొంతుపెగలడం లేదా? అని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గిల్లితే బీజేపీకి, బీజేపీని గిల్లితే కాంగ్రెస్‌కు నొప్పిలేస్తుందని ఎద్దేవాచేశారు. తెలంగాణలో ఈ రెండు పార్టీల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. విపక్షాల ఫోన్ల మీద కేంద్రం పెగాసెస్ స్పైవేర్‌ను వాడిందని ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు విచారణకు ఆదేశించలేదో, ఎందుకు విచారణకు డిమాండ్ చేయలేదో ఆ రెండు పార్టీలు చెప్పాలని, రాష్ట్రంలో రైతుల జీవితాలు అతలాకుతలమవుతుంటే వారి సమస్యలపై దీక్ష చేసేందుకు బీజేపీ ఎందుకు ముందుకురావడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంపై నిరాధార, నిందారోపణలతో కాంగ్రెస్ కాలం వెల్లదీస్తూ ప్రజలను మభ్యపెడుతుంటే దానికి బీజేపీ అండగా నిలుస్తున్నదని విమర్శించారు. బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే రైతుల కోసం, తాగునీళ్లు లేక రోడ్డెక్కుతున్న ఆడబిడ్డల కోసం, రుణమాఫీ అమలు కోసం, ఎకరాకు రూ.15వేల రైతుభరోసా కోసం, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేల కోసం, ప్రతి మహిళకు ప్రతినెలా రూ.2500, బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, ల్యాప్‌టాప్‌ల గురించి, ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ గురించి దీక్షలు చేయాలని సూచించారు.

# కేసీఆర్‌పై కుట్రపూరితంగా దుష్ప్రచారం

- వాస్తవాలను నిర్ధారించుకోకుండా తప్పుడు వార్తలు
- చానళ్లపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం
- బీఆర్ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్


బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, గెల్లు, విప్లవ్ కుమార్.మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

బంజారాహిల్స్/హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సాధన కోసం పోరాడిన, పదేండ్లపాటు సీఎంగా పని చేసిన కేసీఆర్ ప్రతిష్ఠ దెబ్బతిసేలా కొన్ని న్యూస్‌చానళ్లు కుట్రపూరితంగా తప్పుడు ప్రసారాలు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బీఆర్ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్ తెలిపారు. శుక్రవారం ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లలో 16 చానళ్లు, యూట్యూబ్ చానళ్లపై ఫిర్యాదు చేశారు. అనంతరం తెలంగాణభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఢిల్లీ కోర్టులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ చర్చ సందర్భంగా ఈడీ కేసీఆర్ పేరును ప్రస్తావించిందని కొన్ని చానళ్లు ఇష్టమొచ్చిన వార్తను ప్రచారం చేశాయి. వాస్తవాలను నిర్ధారించుకోకుండా, కేసీఆర్ ఇమేజ్‌ను దెబ్బతియాలని, ఆయనపై బురద చల్లాలని వార్తలను ప్రసారం చేసినట్టుగా ఉన్నది. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించిన ఆ చానళ్లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాం' అని వెల్లడించారు. వాస్తవానికి లిక్కర్ కేసుపై జరిగిన వాదనల సమయంలో ఓ న్యాయవాది పొరపాటున మాట్లాడిన ఒక మాట ఆధారంగా.. కేసీఆర్ డైరెక్షన్‌లోనే లిక్కర్ స్కామ్ అంటూ పలు మీడియా చానళ్లు తప్పుడు కథనాలు ప్రసారం చేశాయి. అయితే సదరు న్యాయవాది ప్రస్తావించిన విషయంలో వచ్చిన పేరు మాగుంట రాఘవ తండ్రి మాగుంట శ్రీనివాస్‌రెడ్డి అని తేలింది. తప్పుడు కథనాన్ని ప్రసారం చేసిన చానళ్లలో ఏబీఎన్, ఈటీవీ, వీ6, ఎన్టీవీ, ఐ న్యూస్, అమ్మ న్యూస్, బీఆర్కే న్యూస్, డయల్ న్యూస్, జర్నలిస్ట్ సాయి, మైక్‌టీవీ న్యూస్, నేషనల్ హబ్, ప్రైమ్9 న్యూస్, ఆర్‌టీవీ, రాజ్‌న్యూస్, రెడ్‌న్యూస్, వైల్డ్ వోల్ఫ్ ఉన్నాయని బాల్క సుమన్ వివరించారు. చానళ్ల యజమానులు, కీలక బాధ్యతల్లో ఉన్నవారు, యాంకర్లపై ఫిర్యాదు చేశామని తెలిపారు. తప్పుడు వార్తలను ప్రచారం, ప్రసారం చేస్తున్న చానళ్లపై చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వం కోసం, సంస్కృతి, ప్రాంత అవసరాల కోసం పోరాడినవారిని, వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా, రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఆ చానళ్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని తప్పుడు కూతలు కూసినా కేసీఆర్ నాయకత్వంలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. అందరం కలిసి తెలంగాణ ప్రయోజనం కోసం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, పోరాటాం చేస్తామని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కే విప్లవ్‌కుమార్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.


T NEWS
EDUCATION FAIR 2024
• SEMINARS • WORKSHOP • EXPO

GRAND INAUGURATION BY



SRI MAGANTI GOPINATH
MLA, JUBILEEHILLS

PASSED SSC, INTER, DEGREE
NEXT ఏంటి?

GET ALL YOUR QUERIES ANSWERED
@ KAMMA SANGAM, AMEERPET, HYDERABAD
ENTRY FREE
JUNE 1,2 | SAT, SUN
10:00 AM – 07:00 PM

10th, ఇంటర్మీడియట్ తరువాత ఏ కోర్సు ఎంచుకోవాలి?
ఇంజనీరింగ్ లో బ్రాంచి ఎంపికలో ఇబ్బంది పడుతున్నారా?
EAMCET వెబ్ కౌన్సిలింగ్ లో కాలేజీల ఎంపికలో తికమకపడుతున్నారా?
ఇంజనీరింగ్ లో ఏ కోర్సు చేస్తే ఫ్యూచర్ బాగుంటుంది?
మొదలైన మీ సందేహాల పరిష్కారానికి ఒకే ఒక చక్కని వేదిక T News ఎడ్యుకేషన్ ఫెయిర్-2024.
ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మసీ, ఓవర్సీస్ & బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజీలు మరియు యూనివర్సిటీల వివరాలను ఒకేచోట తెలుసుకునే అద్భుత అవకాశం తప్పక విచ్చేయండి.
నిష్ణాతులైన ప్రముఖులచే మాక్ కౌన్సిలింగ్, సెమినార్స్, కెరీర్ కౌన్సిలింగ్ నిర్వహించబడును.

MARRI LAXMAN REDDY GROUP OF INSTITUTIONS | VIGNAN'S UNIVERSITY | Geetanjali College of Engineering and Technology | NARAYANA IAS ACADEMY | Sri Chaitanya Educational Institutions | GURU NANAK INSTITUTIONS HYDERABAD
STANLEY | ICFAI GROUP | BRILLIANT GROUP OF TECHNICAL INSTITUTIONS | St. PETER'S ENGINEERING COLLEGE | SHARDA UNIVERSITY
AVANTHI | SREE DATTHA INSTITUTIONS | MALLA REDDY UNIVERSITY | METHODIST COLLEGE OF ENGINEERING & TECHNOLOGY | GITAM NAAC A++ ACCREDITED
AMITY | MAESTRO DYNAMICS | Parul University | Ganpat University | EduCare OVERSEAS EDUCATION
INSTITUTE OF AERONAUTICAL ENGINEERING | Vardhaman College of Engineering | Marwadi University | Telangana Today | నమస్తే తెలంగాణ

www.tnewstelugu.com